

ఉత్సాహంగా తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ బాబు మాట్లాడుతూ. తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ ఆధారంగా ఎల్లో బెల్టులు, ఎల్లో-1, గ్రీన్, గ్రీన్-1, బ్లూ బెల్టులు సాధించినట్లు తెలిపారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా తైక్వాండో విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటి పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28, 29 తేదీల్లో మేడ్చల్ మల్కాజిగిరిలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ తైక్వాండో కోచ్ లు శంకర్, రాజేష్, రఫీ, సాయికీర్తన, లయ, వీణ, నవదీప్, వెంకటకృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్
1
సోమవారం 9 జనవరి 2023



కమలానికి ఆదరణ కరువు

- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే : పార్టీలు
- ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకమే..
- పెరుగుతున్న లౌకిక,ప్రజాస్వామిక శక్తులు
- ఉమ్మడి జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీజేపీ బలహీనంగా ఉంది. ఆ పార్టీ అంటేనే ఓటర్ ముదురుకొని కార్యకర్తల పెదవులు విరుస్తున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, డీఎస్పి ,టీడీపీ,కమ్యూనిస్టు పార్టీలున్నాయి. ఉద్యమ పార్టీలుగా వామపక్షాలు ఉంటే సాంప్రదాయ పార్టీలుగా మిగతావి పనిచేస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలున్నాయి. ఈ పార్టీ తెలంగాణ సెంటిమెంట్‌తో బీఆర్ఎస్, సంక్షేమ పథకాల పేరుతో బీజేపీ ప్రచారం చేసుకుంటున్నారు. 2018లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ తప్ప మిగతా 13 నియోజకవర్గాలల్లో టీఆర్ఎస్ గెలిచింది. రెండు ఎంపీ స్థానాలు సైతం కైవసం చేసుకున్నది. 2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చే అవకాశాలున్నాయని పలువురు తెలిపారు. ముఖ్యంగా గతంలో రెండు పడకల గదులు ,దళితులకు మూడెకల భూమి, పింఛన్లు తదితర వాటిని ప్రచారం చేసు కుంటూ అధికారం నిలబెట్టుకున్నది. ఈసారి రుణమాఫీ, దళిత బంధు రెండు పడకల గదుల నిర్మాణం ఆశించిన స్థాయిలో ప్రజలకు అందలేదని ఆరోపించారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో టీఆర్ఎస్ పట్ల ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అతిపెద్ద ప్రతి పక్ష పార్టీగా కొనసాగుతున్న కాంగ్రెస్ ఉనికిని కాపాడు కోవాలని నాయకులు గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా వాసి రేవంత్ రెడ్డి పీసీసీ పగ్గాలు చేపట్టడంతో ఈ జిల్లాపై తీవ్ర ప్రభావం పడింది. మళ్లీ పూర్వ వైభవం కోసం రేవంత్ రెడ్డి పాద యాత్ర ఈ జిల్లా నాయకులు సైతం పలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ బలోపేతం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి నాయకులు కరువై య్యారు. అయినా గ్రామాలల్లో ఓటు బ్యాంకు పదిలంగా ఉందని చేప్పావచ్చును.ఇప్పటినుండే కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి నాయకులు ప్రయత్నిస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు పెద్ద కష్టమేమి కాదని వారి అంచన.కల్వకుర్తి, జడ్చర్ల, దేవరకద్ర, వనపర్తి, గద్వాల వంటి నియోజక వర్గంలో నాయకులు లేకపోవడం కాంగ్రెస్‌కు నష్టం వచ్చె రావచ్చని ప్రముఖులు తెలిపారు. అయినా ఇటీవల కొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా ప్రచారం చేసుకుంటూ ఓటర్లను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ ఇప్పటికైనా స్పందించి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే కొన్ని నియోజకవర్గాల్లో గెలిచే ఆవకాశం ఉంటుందని విశ్లేషకులు గుర్తుచేశారు. కాంగ్రెస్ తర్వాత డీఎస్పీ,టీడీపీ రాజకీయం ప్రభావం చూపుతాయి. ప్రధానంగా వనపర్తి అచ్చంపేట నియోజక వర్గం టీడీపీ నాగర్‌కర్నూల్,మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాలలో బీఎస్పీ ఉనికిని చాటుకునే అవకాశాలున్నాయి. మిగతా ప్రాంతాల్లో రాజకీయంగా ప్రభావం చూపనప్పటికీ కొంత మేరకు ఓట్ బ్యాంకు ఉంది. టిఆర్ఎస్ కాంగ్రెస్ మైత్రి కోసం ప్రయత్నాలు చేస్తే జిల్లాలో ఊహించని విధంగా రాజకీయ ఫలితాలు ఉంటాయి. ఇక జనసేన పార్టీ రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ జన సమితి పార్టీలు ఉన్నప్పటికీ పెద్దగా ప్రభావం చూపవు.అయినా ఒకటి రెండు నియోజకవర్గాలలో మైత్రిగా పనిచేస్తే గెలుపోటములను తలకిందులు చేసే అవకాశాలున్నాయి. ప్రధానంగా జనసేన పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్, నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే పాదయాత్రను మొదలుపెట్టారు. జనసేన పార్టీకి విద్యార్థి యువజన బలం ఎక్కువగా ఉంది. లక్ష్మణ్ గౌడ్‌కు టికెట్ వస్తే నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలో బాగా ఓట్లను చీల్చే అవకాశం ఉన్నాయి.

ఈసారి స్వచ్ఛంద సేవా సంస్థ లదే హవా

ఏ పార్టీలో లేని కొంతమంది ఎన్నారై పలు స్వచ్ఛంద సంస్థలకు చెందిన నాయకులు ప్రజల మద్దతు కోసం ఇప్పటికే నియోజకవర్గాలను చుట్టుముడుతున్నారు.కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రజలకు మౌలిక వసతుల కల్పన పేరుతో గ్రామాలలో తిరుగుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజక వర్గంలో ఐక్యత ఫౌండేషన్ పేరుతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ పేరుతో తలకొండపల్లి జడ్పీటీసీఉప్పల వెంకటేష్ తదితరులు ప్రజల మద్దతును కూడగట్టుకుంటున్నారు.వీరికి ఏదైనా పార్టీ సహకరిస్తే అధికార పార్టీని సైతం మట్టి కల్పించే విధంగా అత్యధిక ఓట్లతో గెలిచే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. గోలీ శ్రీనివాస్‌రెడ్డి,కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్ ఠాగూర్ తదితర రాజకీయ నాయకులు సైతం ఈసారి తమ రాజకీయ భవిష్యత్తును రూపొందిం చుకుంటున్నారని పలువురు తెలిపారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీజేపీ ఏకాకిగా మారింది.లౌకిక శక్తులు ప్రజాస్వామిక వాదులు విద్యావంతులు కమలం నాయకులు దూరంగా ఉంటున్నారు. దుబ్బాక ఎన్నికలు తర్వాత నుంచి నూతనంగా వస్తున్న నాయకులు అంత ఆదరణ చూపడంలేదు. టీ ఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలకు అనుకూలంగా మాట్లాడుతున్నారు తప్ప బీజేపీ వైపు మొగ్గు చూపడం లేదని పలువురు తెలిపారు. కిందిస్థాయి ఓటర్ మొదలుకొని పై స్థాయి నాయకుల దాకా మతమౌఢ్య పార్టీకి దూరంగా ఉండాలని అంచనాలు వేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో శరవేగంగా రాజకీయ సమీకరణలు మారుతున్నప్పటికీ బీజేపీకి మాత్రం అనుకూలమైన వాతావరణం లేదు. మతం కులపిచ్చి గలవారికి దూరంగా ఉంటేనే నిజమైన ప్రజాస్వామికమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమ బాటలో వామ పక్షాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వామపక్షాలు కీలకంగా ఉన్నాయి.ముఖ్యంగా సీపీఐ(ఎం) ,సీపీఐన్యూడెమోక్రసీలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు బలంగా చేస్తున్నాయి. ప్రధానంగా రైతులు వ్యవసాయ కార్మికులు విద్యార్థులు ఉద్యోగస్తులు స్కీం వర్కర్లు వారి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తున్నారు.పాలక పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పాలకవర్గాలను నిలదీస్తున్నారు. అందుకే గెలుపోటములతో సంబంధం లేకుండా పార్టీలు ప్రజలను నమ్ముకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఉద్యమిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీల మద్దతు ఎక్కడ ఉంటే ఆ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంతలను ఘనంగా సన్మానం చేశారు. నాయకులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జీఎంఆర్ నియామకంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. జీఎంఆర్ నేతృత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కార్మికుల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలేనని అన్నారు. ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్. ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్. నాయకులు బాబుమియా, వినయ్ కుమార్, హాష్మి, గోపాల్, ఖాదర్, అబ్దుల్లా, నాగేష్, ఫజల్, సాయి, శ్రీకాంత్, శ్రీను, లక్ష్మన్న, శేఖర్, రాజు పాల్గొన్నారు.

కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో జిల్లా విద్యార్థుల ప్రతిభ



మహబూబ్ నగర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆదివారం డ్రాగన్ షోటోకాన్ కరాటే డు ఇండియా నిర్వహించి నటు వంటి బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభా చాటినట్లు మహబూబ్ నగర్ జిల్లా అర్బన్ అధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్. కే. మోసిన్ తెలిపారు. డ్రాగన్ షోటోకాన్ కరాటే డు ఇండియా ఫౌండర్ సాలం బిన్ ఉమర్ ఆధ్వర్యం లో బెల్టు గ్రేడింగ్ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో మహబూబ్నగర్కు చెందిన 40 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో 20 మంది ఎల్లో బెల్ట్, 5 గ్రీన్ బెల్ట్, 5 బ్లూ బెల్ట్ , 7 మెరున్ , 3 బ్రౌన్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. బెల్టులు సాధించిన విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే డు ఇండియా ఫౌండర్ సాలంబిన్ ఉమర్, ఉపాధ్యక్షులు అంజన్ ప్రసాద్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా అర్బన్ అధ్యక్షులు మోసిన్, కరాటే మాస్టర్లు అర్బాత్, ఫహీమ్, వెంకటేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రాక్టీస్ టెస్టుల్లో పాల్గొన్న రిషి విద్యార్థులు



మహబూబ్ నగర్ : రిషి జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రాక్టీస్ మాస్ టెస్ట్ పరీక్షల పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ మార్క్ టెస్ట్ విజయ వంతంగా ముగిసిందని తెలిపారు. ఈ నెల 24 నుండి ప్రారంభం కాబోతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షల సందర్భంగా ఈ మాక్ టెస్టు కొరకు స్థానిక రిషి జూనియర్ కాలేజీ విద్యార్థులు హాజరై తన విద్యా సామర్థ్యాన్ని పరీక్షించుకున్నారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇలాంటి పరీక్షల వల్ల రాబోయే జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాయడానికి అవగాహన కలుగుతుందని పలువురు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అన్విత, వరప్రసాద్ రెడ్డి, రామ్నాథ్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ మార్క్ టెస్ట్ నిర్వహణలో సహకరించిన జేపీఎన్సీ కరస్పాండెంట్ రవికుమార్, ప్రిన్సిపల్ సృజన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రిషి కాలేజ్ కరస్పాండెంట్ చంద్రకళ వెంకట్, సలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి, మరియు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి తో పాటు నరసింహ ఇంచార్జ్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా పదవి విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ప్రాంగణంలో జిల్లా మొదటి మహాసభ నిర్వహించారు.జిల్లా కన్వీనర్ కె రామదాస్ అధ్యక్షత నిర్వహించగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ పొందిన ఉద్యోగుల పట్ల వివక్ష చూపిస్తుందని వారు అన్నారు. తక్షణమే రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మాసభలో జిల్లా మృత్యుంజయుడు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో ఖానాపూర్ గ్రామనికి చెందిన బొక్క లాలయ్య(71) అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. వెంటనే స్పందించి లాలయ్యకు ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, బ్యాగరి శేఖర్, రామలింగం, రాజేందర్ రెడ్డి, రమేష్, లింగం, మల్లేష్, నర్సింలులు, పాపిరెడ్డి, పుల్లయ్య ,నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వైద్య సేవకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



గండీడ్ : మండల కేంద్రంలో ఆదివారం జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో వైద్య సేవకుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్స్ నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు.వైద్య విజ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,తాయరు పాషా వి కేర్ హాస్పిటల్ ఆంజనేయులు, గండీడ్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్, గౌరవ అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్, శ్రీనివాసులు మండల వైద్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనాధ ఆశ్రమాల్లో అన్నదానం

రాజాపూర్ : రాజాపూర్ మండల టీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విజయ్ పార్టీలో అందరి మన్ననలు పొందుతు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి విధేయుడిగా ఉంటున్న విజయ్ కుమార్ జన్మదిన తెలిపారు. సందర్భంగా నర్సింగ్ తండా వార్డు సభ్యులు ఇబ్రహీం పల్లి యాదయ్య సత్యేశ్వర మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ నాయకులు బంగారం వెంకటేష్, ఉప సర్పంచ్ రాజు, నవీన్, హనుమంతు, వెంకటేష్, జనార్దన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యత ద్వారానే విజయాలు

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తే విజయాలు సాధ్యం అయితాయని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు . ఆదివారం భూత్పూర్ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో భూత్పూర్ మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలి కార్మికుల మండల కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎ. రాములు హాజరై మాట్లా డుతూ మున్సిపల్ కార్మికులు ,గ్రామపంచాయతీ కార్మికులు, కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు కూడా పెరగాలని, ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్, గ్రాటీటీ సౌకర్యాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్తిక విధానాల వలన ఉన్న ఉద్యోగాలు ఓడిపోయినాయి. ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, బ్యాంకులు ఓడరేవులు, రైల్వేలు విమానయనాలు, బొగ్గు గనులు ప్రైవేట్ వారికి దారా దత్తం చేయడం వలన రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ సౌకర్యం దళితులకు గిరిజనులకు వెనుకబడిన కులాలకు మైనార్టీలకు వర్గాల వారికీ లేకుండా పోయినాయన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ గగ్రాట్యుటీ అమలు చేయాలని ఎనిమిది గంటల పనిదినం అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ హమాలి కార్మికులకు ప్రభుత్వ ప్రైవేటు రవాణా సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవిత బీమా సౌకర్యాలను కల్పించాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ భూత్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు మైబు,జి. నారాయణ హమాలి కార్మికుల నాయకులు లింగగళ్ల యాదయ్య, వెంకటయ్య మున్సిపల్ కార్మికుల నాయకులు లింగగళ్ల నరసింహ గడ్డంబాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'ప్రోటోకాల్ కాల్ పాటించని జిఎంఆర్ '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీకి మహబూబ్ నగర్ జిల్లాకు కొత్తగా నియమించబడ్డ జి మధుసూదన్ రెడ్డి పార్టీ నాయకులను ప్రోటోకాల్ ప్రకారం గౌరవించాలని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రోటోకాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని నాయకులు చర్చించుకుంటున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పార్టీ నియమ నిబంధనల ప్రకారం నడుచుకుంటే పార్టీకి మరింత బలం చేకూరుతుందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ శిక్షణ కోఆర్డినేటర్ గా, మైనార్టీ సెల్ విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం ఈ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్న జహీర్ అక్బర్, శనివారం జిల్లా మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు ఎం ఎస్ యు అధ్యక్షుడు మహమ్మద్ ఆవేదుకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించినట్లు విద్యార్థి సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తున్న లింగం నాయకుని కూడా ఇప్పటివరకు ఇవ్వడం లేదని చర్చించుకుంటున్నారు. ఇప్పటివరకు పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్లుగా గుర్తింపు ఉన్న నాయకులను సమన్వయం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవ్వడానికి ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకులే అభిప్రాయం వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలు పాటించడం ద్వారా పార్టీ మరింత అభివృద్ధికి దోహదపడుతుందని పార్టీ శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

'కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కార్మికులకు నష్టం '



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కార్మికుల హక్కులను అరించి వేస్తున్నాయని టీఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కోయిలకొండ మండల టిఎఫ్టియు కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండరును ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ప్రతి సంవత్సరము క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ప్రతి కార్మిక కుటుంబానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మికులకు గొడ్డలిపెట్టు గ తయారయ్యాయని ఆయన విమర్శించారు .ఈ కార్యక్రమంలో టిఎఫ్టియు జిల్లా నాయకులు కే జైపాల్ రామచంద్రయ్య కోయిలకొండ మండల టిఎస్పి అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రాములు, రాములు నరేష్ లక్ష్మయ్య బాలరాజు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి మోడల్ పరీక్ష విజయవంతం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ 10వ తరగతి మోడల్ పరీక్ష విజయవంతం అయినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంత్ తెలిపారు. ఈ పరీక్ష పత్రాలను తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య గారువిడుదల చేశారని. వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్లో ఉన్న భయాన్ని దూరం చేసేందుకు ఇలాంటి మోడల్ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉద్యమాలు .ధర్నాలే, కాకుండా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మోడల్ ఎంసెట్, మరియు మోడల్ నీట్, ఎలాంటి పరీక్షలు మరెన్నో నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్ష ఫలితాలు త్వరలో ప్రకటిస్తా మని వెల్లడించారు. జిల్లా మొదటి బహుమతి 10000, రెండో బహుమతి 5000 , మూడోవ బహుమతి 3000 మరియు షీల్డ్ ప్రతి పాఠశాలకు మొదటి మరియు రెండవ బహుమతులు అందిస్తామని అన్నరు. జిల్లా నలుమూలల నుండి 5473 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఈశ్వర్ నందు శ్రీనాథ్ ,రాధిక, భాను ,నందు, రమాదేవి పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ రాజాపూర్ మండల కేంద్రాలలో జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పది తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, బాలనగర్ ,రాజాపూర్ మండలంలోని దాదాపు 600 మంది విద్యర్థులతో నిర్వహించారు. అనంతరం బాలానగర్ మండల అధ్య క్షులు అశోక్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకే పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా విద్యారంగా సమస్యల పరిష్కారానికై అనునిత్యం పోరాటాలతో ముందుకు వెళ్తున్న విద్యార్థులను చదువుల్లోను ముందుంచాలని కోరుకుంటూ 8వ తేదీన జిల్లా స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నది.ఈ యొక్క టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిగా 10,000 రూపా యలు,రెండవ బహుమతిగా 5,000 రూపా యలు, మూడవ బహు మతిగా 3,000 రూపా యలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చంటి, మహేంధర్ ,జుబైర్, సుబ్రహ్మణ్యం, నరెష్, ఆరిఫ్,రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.



9న మహా ధర్నా



మహబూబ్ నగర్ : గ్రామ ప్రథమ పౌరులు గ్రామ సర్పంచులు ఎదుర్కొ ంటున్న ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 9వ తేదీన హైదరాబాద్లోని ఇందిరా పార్క్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటు జిల్లాలో గ్రామ సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ అప్పులు చేయడం వడ్డీలు కట్టలేక కూలీలుగా సెక్యూరిటీ గాడులుగా పని చేస్తున్న దుస్థితి ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వారు ఆరోపించారు. చివరకు భార్య మెల్లలో ఉన్న పుస్తెలతాలు అమ్మి అప్పులు కట్టిన దృశ్యాలు ఈ జిల్లాలో ఉప్పల్ కుప్పలుగా కనిపిస్తున్నాయన్నారు. ఈనెల 2న చేపట్టిన టిఆర్ఎస్ అరాచక పాలన పోలీసులు అడ్డుపెట్టుకొని అరెస్టులకు చేయించిందని వారు ఆరోపించారు. హైకోర్టును ఆశ్రయించగా ఈనెల తొమ్మిదవ తేదీకి అనుమతి ఇచ్చిందని జిల్లాలోని సర్పంచులందరూ పార్టీలకు అతీతంగా ఈ మహా దారుణంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ మహిళా విభాగం అధ్యక్షురాలు వసుంధర మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు జహీర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

'మహబూబ్ నగర్ పై మోడీ కన్ను '



మహబూబ్ నగర్ : దక్షిణాది రాష్ట్రాల సంపదను దోచి గుజరాతీ పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే ప్రధాని నరేంద్ర మోడీ మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉండవచ్చని తెలంగాణ ఉద్యమ నేత, ప్రముఖ సామాజిక వేత్త, బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబ్ నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల నుండి ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటుకు పోటీ చేస్తారని వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. దక్షిణాది రాష్ట్రాల సంపదను మరింతగా దోచి గుజరాతీ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు ఇక్కడకు వస్తున్నారా? అని నిలదీశారు. బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు ఏం ఒరగబెట్టిందని ప్రశ్నించారు. బీజేపీ దక్షిణాది రాష్ట్రాలపై సవతితల్లి ప్రేమ చూపుతున్నదని ఆరోపించారు. లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ తలుపులు మూసి, పెప్పర్ స్ప్రేలను ఉపయోగించి తెలంగాణ బిడ్డకు పురుడు పోశారని తెలంగాణ అస్తిత్వాన్ని అవహేళన చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మండల స్థాయి కరాటే బెస్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ

నవతెలంగాణ- కొత్తకోట

కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ మండల స్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు 100 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు కొత్తకోట, పాలెం, రామనంతపురం, మదనాపురం, విద్యార్థిలు పాల్గొన్నారు. వీరిలో చక్కటి ప్రతిభ కనబరిచిన బెల్టు సర్టిఫికెట్ సాధించారు. ఎల్లో బెల్ట్ 30 మంది, గ్రీన్ 20 మంది, ఆరెంజ్ 25 మంది, బ్లూ 20 మంది, మెరూన 3 బ్రౌన్ 2 సాధించారు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, పరమేష్, సుమా జహంగీర్ ఇంతియాజ్ మంజునాథ్ శివ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఖర్చు బారెడు ....ఆదాయం మూరెడు

- అన్నం పెట్టే అన్నదాత కష్టార్జితం రు.3971
- భూమిని నమ్మిన రైతుకు పుట్టెడు కష్టాలు
- అతివష్టి అనావష్టినీ ఎదిరించిన దక్కని గౌరవం
- ఆరో కాలం పనిచేసే కర్షకుడి పై ప్రత్యేక కథనం

కాలం అతి వేగంగా ప్రయాణిస్తున్న రోజులు ఇవి....ప్రతి వ్యక్తి తక్కువ సమయంలో అభివద్ధిలోకి వస్తున్న కాలం....ఆదాయం వచ్చే మార్గాలను ఎంచుకుంటున్నాం మనుషులు. ఖరీదైన దుస్తులు విలాసవంతమైన బంగాళాలు కార్లు ఉన్న జీవనానికి కావలసింది ఆహారం. అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని నమ్ముకున్న అన్నదాత ఆదాయం నెలకు కష్టార్జితం కేవలం 3971. ప్రభుత్వం రైతు పడుతున్న కష్టాలను చూసి రైతుబంధు అందిస్తున్న పెట్టే ఖర్చు వస్తున్న ఆదాయం తెలుసుకుంటే మనసు చెల్లించుతుంది. ఒక రైతు వరి ధాన్యం పంటపై పెట్టిన ఖర్చు వస్తున్న ఆదాయంపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ- మహబూబ్ నగర్

మనుషులకు ఆహార ఉత్పత్తుల్లో నవధాన్యాలు ఒక భాగం అయితే నిత్యం అందరికీ అవసరమైన ఆహారం మాత్రం బియ్యం. మహబూబ్‌నగర్‌లాంటి జిల్లాలో వరి పంట రెండుసార్లు సాగు చేసే నేలలున్నాయి. ఏడాదికి ఒక్క పంట పండే భూములున్నాయి. రైతు ఖర్చు తగ్గించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పంటకు ఎకరానికి 5000 పెట్టుబడి సాయం అందిస్తుంది. పెరుగుతున్న ధరల దష్ట్యా వ్యవసాయం అంటేనే భారీ ఖర్చుతో కూడుకున్న విషయం అని అందరికీ తెలుసు. మనుషులు నాగళ్ళతో పనిచేసే విధానం పోయి యంత్రాలు పనిచేసే రోజులు వచ్చాయి. ఒక్క ఎకరం పై రైతు పెట్టే ఖర్చు వచ్చే ఆదాయం ప్రతినెల చొప్పున అతనికి అందే కష్టార్జితం ఈ లెక్కల్లో క్లుప్తంగా చూద్దాం. ఒకవేళ ప్రకతి కన్నెర చేసిన, వడగండ్ల వాన, గాలి దుమారం, తెగులు సోకిన పంట దిగుబడి తగ్గితే రైతు పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రైతు దిగుబడి ఇంకా 50శాతం నుంచి 70శాతం పెరగడానికి ప్రభుత్వాలు ప్రత్యాం మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వం మద్దతు ధర పెరగాలి. ధాన్యాన్ని నిలువ చేసుకొని మద్దతు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు గోదాములు నిర్మించాలి. ప్రతి ఒక్కరూ క్రికెటర్లకు సినిమా హీరోలకు రాజకీయ నాయకులకు మద్దతుగా ఆందోళనలు చేస్తారు. కానీ అన్నం పెట్టి హర్షకుడి గురించి మిగతా వర్గాల వారు ఎందుకు మాట్లాడటం లేదు.



ఒక ఎకరానికి రైతు పెట్టుబడి ఖర్చులు (2022) ఏడాదికి

1. నారు మడి, పొలం దున్నడం	రూ. 5,500
2. కార్యట చేయడం.	రూ. 1500
3. అంచులు తీయడం.	రూ.1000
4. నాటు వేయడం.	రూ. 4000
5. వరి విత్తనాలు హైబ్రిడ్ 20 కిలోలు.	రూ.1800
6. కలుపు మందు, తీయడం.	రూ. 1800
7. డీఏపి 2 బస్తాలు.	రూ.2,500
8. జింక్ 10 కిలోలు.	రూ..600
9. గుళికలు.	రూ..1000
10. యూరియా 2 బస్తాలు.	రూ..700
11. పొటాషియం బస్తా.	రూ..950
12. మందుల పిచికారి.	రూ..1000
13. వరి కోత మిషన్.	రూ..2000
14. మిషన్ కు ట్రాక్టర్.	రూ. 1000
15. ధాన్యం ఆరబెట్టడం.	రూ..500
16. హమాలీ చార్జి.	రూ. 1000



బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర విజయవంతం

నవ తెలంగాణ -కొత్తకోట

బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర సభ విజయవంతంగా ముగిసిందని బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీమన్న నాయుడు అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన సభలో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీమన్న నాయుడు మాట్లాడుతూ చదువు కోసం, సామాజికన్యాయం కోసం, పాలమూరు నుండి పట్నం వరకు..33 జిల్లాలు,80 నియోజకవర్గాలలో డిసెంబర్ 2 నుంచి జనవరి 8 వరకు,36 రోజులు పాటుగా కొనసాగిన.. బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర ముగింపు సభ ఇందిరా పార్క్, హైదరాబాద్ లో, రాష్ట్రంలోని సబ్బండ బీసీ వర్గాలచే విజయవంతంగా ముగిసిందని అన్నారు. మన బీసీల ఐకమత్యాన్ని నిరూపించి, మన సత్తా చాటి చెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సానేగౌని బాలరాజ్ గౌడ్,రాష్ట్ర బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షులు సిర్ర వంశీ ముదిరాజ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సహాయక వ్యవసాయ కార్యాలయం సిద్ధం



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండల ప్రజా పరిషత్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సహాయక వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అన్నారు. ఆదివారం భవనాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 12 న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించడానికి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంత మౌనిక మల్లేష్, మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, సింగిల్ విండో చైర్మన్ వాసుదేవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రవణ్ కుమార్ రెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ ,జిల్లా విద్యార్థి విభాగ నాయకులు శ్రీనివాస్ జి, మండల మహిళా అధ్యక్షురాలు నిర్మల వెంకటరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దూత మన్నెంకొండ, మండల నాయకులు ఎల్‌బిసి కృష్ణయ్య గౌడ్ గులాబీ గోవిందు, మండల యూత్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కనిమెట్ట గ్రామ పార్టీ అధ్యక్షులు కోటీశ్వర్ రెడ్డి, మంద రవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఆరో వార్డు బీసీ కాలనీకి చెందిన హరిజన జక్కన్న ఆదివారం చనిపోయాడు ఈ విషయం తెలిసిన వార్డు మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీది శ్రీనివాసులు వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం దహన సంస్కరాల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అందుకే కుటుంబ సభ్యులు శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గట్టన ,సుదర్శన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పోలీసుల జట్టు విజయం



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా నేషనల్ యూత్ డే సందర్భంగా కొత్తకోట పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, ప్రతిభ జూనియర్ కాలేజ్, నివేదిత జూనియర్ కాలేజ్, పోలీస్ లు కలిసి టీం 4 టీంలు పోటీల్లో పాల్గొని పోలీసుల జట్టు విజయం సాధించింది. క్రికెట్ అడగ మొదటగా ప్రతిభా జూనియర్ కాలేజ్ పోలీస్ టీం క్రికెట్ తలపడి పోలీస్ టీం విజయం సాధించి ఫైనల్ చేరుకున్నారు. తర్వాత నివేదిత కాలేజ్ , గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ స్టూడెంట్స్ క్రికెట్ ఆడగా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ స్టూడెంట్స్ ఫైనల్ కి వచ్చారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, పోలీస్ టీం ఫైనల్లో పోటీ పడగా పోలీస్ టీం 26 రన్ ల తేడాతో విజయం సాధించింది. విజేతలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి బహుమతుని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగశేఖర్ రెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ పుట్టినరోజ వేడుక

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల పరిధిలోని గ్రామాలలో ఆదివారం పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మెగారెడ్డి అభిమానులు కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనపర్తి లోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ ముక్కలు పంచిపెట్టారు. తమ అభిమాన నాయకుడు మెగారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఉన్నత పదవులను అలంకరించాలని వారు కోరారు. సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెగా రెడ్డికి శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర ఫుడ్ చైర్మన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ- కొత్తకోట



తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ కు తెలంగాణ జాగృతి వనపర్తి జిల్లా యువజన విభాగం కో కన్వీనర్ దాసరి విజయ ముదిరాజ్ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పని చేసిన ఉద్యమకారులకు పదవులు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవ్వడం సంతోషంగా ఉందని దాసరి విజయ్ అన్నారు.

గొర్రెల పరిశోధన కేంద్రాన్ని ఎత్తివేయడాన్ని ఉపసంహరించాలి

- గొర్రెల మేకల పెంపకార్ల సంఘం నాయకులు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న గొర్రెల పరిశోధన కేంద్రాన్ని ఎత్తివేయొద్దని గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కురుమ యాదవ సంఘాలు మరియు గొర్రెల మేకల పెంపకార్ల సంఘం నాయకులు రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో గొర్రెల పరిశోధన కేంద్రాన్ని సందర్శించి పరిశోధన కేంద్రాన్ని ఎక్కడికి తరలించరాదని జేఏసీ యర్సన్ శ్రీశైలం చేశారు. పరిశోధన కేంద్రం పై వస్తున్న అధికార అనధికార వార్తల ప్రకారంగా తక్షణమే 353ఎకరాలు గొర్రెల పరిశోధన కేంద్రాన్ని కేటాయించిన తర్వాతనే అక్కడ కోర్టు కాంప్లెక్స్ ఇతర నిర్మాణాలు చేపట్టాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు .1957లో నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మూడవ పరిశోధన కేంద్రంగా దక్కన్ జాతి గొర్రెల అభివృద్ధి కోసం గొర్రెల్లో వస్తున్నా రోగనిర్ధారణకు నాణ్యమైన పొట్టేలు అభివృద్ధి కోసం ,నాణ్యమైన గడ్డి విత్తనాలు ,చెట్ల పెంపకాల కోసం దక్షిణ తెలంగాణలో మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటుచేసిన ఏకైక గొర్రెల పరిశోధన కేంద్రం అని అలాంటి పరిశోధన కేంద్రాన్ని ఇతర శాఖల కేటాయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కోర్టు కాంప్లెక్స్ జీవో 141 వెనక్కి తీసుకొని గొర్రెల పరిశోధన కేంద్రానికి 353 ఎకరాల స్థలము చూపించిన తర్వాతనే గొర్రెల పరిశోధన కేంద్ర స్థలాన్ని తీసుకోవాలి లేనిచో రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల మేకల పెంపకందార్ల కురుమ యాదవ సంఘాలు తెలంగాణ రాష్ట్ర %జీూజ% ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని 2018 మహబూబ్ నగర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఎరసన్ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల పెంపకం దార్ల నాయకులు నాయకులైన కొల్లంపల్లి శ్రీనివాస్ కురువ ,హెచ్ పి కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ,కురుమ యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మాదారం కృష్ణ యాదవ్, శంకరుల్ల రవి కురువ, హెచ్పి కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ కార్పొరేటర్ ,దొడ్డి శ్రీనాథ్ కురువ రాష్ట్ర నాయకులు కొంగల పాండు ఉస్మానియా విద్యార్థి సంఘం నాయకులు ,తదితరులు గొర్రెల పరిశోధన కేంద్రాన్ని సందర్శించి అక్కడ కోర్టు భవనాల సముదాయానికి హద్దులు వేయడము అభ్యంతరకరమని తక్షణమే 353 ఎకరాలు కేటాయించిన తర్వాతనే అక్కడ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని లేనిచో కురుమ యాదవ సంఘాలు గొర్రెల మేకల పెంపకదారుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పరిశోధన కేంద్రాల్లో ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు భూత్పూర్ మండలంలోని పోతులమడుగు శివారులోని 130 సర్వే నెంబర్ లో గతంలో గొర్రెల సంత కోసం 5 ఎకరాల స్థలము కేటాయించారు అట్టి స్థలాన్ని పార్కు కోసం తీసుకొని పార్క్ నిర్మాణం చేపట్టడం కూడా తీవ్రంగా మేం ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర నాయకులు విమర్శించారు. ఎక్కడ గొర్రెల మేకల పెంపకార్ల స్థలాలుంటే వాటిని తీసుకొని నోరులేని గొర్రెల మేకలకు అన్యాయం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా 5 ఎకరాలకు బదులుగా మరో 20 ఎకరాల స్థలం కూడా కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'యువతకు క్రీడలు ఎంతో అవసరం '



నవతెలంగాణ- శ్రీరంగాపూర్

జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ పర్యవేక్షణ అధికారి ఎస్పీ అపూర్వ రావు ఆదేశాల మేరకు శ్రీ రంగపూర్ మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ లోవాలీబాల్ పోటీలను మండల పోలీస్ శాఖ ఎస్సై కెటి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్, జెడ్పిటిసి సభ్యుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సర్పంచ్ వినీలరాణి కుర్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలు ప్రారంభించారు. పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు జ్ఞాపికలతో పాటు, మెడల్స్ ,నగదు పారితోషకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐకేటి మల్లేష్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో అవసరమని, దీనివలన శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదల ఉంటుందని అన్నారు. స్వామి వివేకానంద ని ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాలని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది ,గ్రామస్తులు, పాల్గొన్నారు.

మున్సిపల్ జనరల్ ఫండ్ ఇష్టానుసారంగా ఖర్చు...!

- అభివృద్ధి పనులకు కేటాయింపు శూన్యం.
- కమిషనర్ వేతనం, కారు అలవెన్స్ నెలకు లక్ష.



నవతెలంగాణ- అచ్చంపేట

పురపాలక సంఘం అచ్చంపేటకు సంబంధించిన జనరల్ ఫండ్ నిధులు పాలకవర్గం, అధికారులు ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారని పట్టణంలో చర్చ జరుగుతుంది. జనరల్ ఫండ్ నుంచి పట్టణంలో ఎలాంటి అభివృద్ధి పనులకు కేటాయి ంచడం లేదని, నిధులను కేవలం నిర్వహణ ఖర్చులకు మాత్రమే వినియోగిస్తున్నారని ఆరో పణలు వినిపిస్తున్నాయి. అచ్చంపేటలో 20 వార్డులు ఉన్నాయి.30 వేల పైగా జనాభా నివాసం ఉంటున్నారు. 6500 పైగా నివాస గృహాలు ఉన్నాయి. పట్టణం రోజు రోజు కు విస్తరిస్తుంది. పెరిగిన జనాభాకు మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏ వార్డులో కూడా జనరల్ ఫండ్ నుంచి ఎలాంటి పనులు చేయలేదని తెలిసింది. జనరల్ ఫండ్ నిధులు అన్ని కార్యాలయం నిర్వహణకు, ఇతర ఇంజనీరింగ్ విభాగాల మోటర్ సామాన్లకు ఖర్చు చేస్తున్నారు. నీటి సరఫరా బోరు మోటరు సామాన్లు కొనుగోలు చేయడానికి లక్ష రూపాయలు, ప్రతి నెల పారిశుధ్య సిబ్బంది, ఇతర సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారు. అదేవిధంగా ఎలక్ట్రి కల్ సామాగ్రి ఇతర సామాన్లు కొనడానికి మళ్లీ లక్ష రూపాయలు అక్టోబర్ , నవంబర్ నెలలో నీటి సరఫరా బోరు మోటర్లు సామాను కొనుగోలుకు లక్ష రూపాయలు చొప్పున ఖర్చు చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి గల సెంటర్ లైటింగ్, సైడ్ లైటింగ్ లైట్లు మార్చటానికి క్రేన్ కు 84 వేల రూపాయలు, సెంట్రల్ లైటింగ్ , సైడ్ లైటింగ్ సంబంధించిన కేబుల్ వైర్ కొత్తది మార్చుట మళ్లీ లక్ష రూపాయలు జనరల్ ఫండ్ నిధుల నుంచి ఖర్చు చేశారు. కమిషనర్ బలరాం నాయక్ వేతనం కూడా ప్రతి నెల 62 వేల రూపాయలు జనరల్ ఫండ్ నుంచి ఇస్తున్నారు. మళ్లీ అదనంగా కమిషనర్ కారు అలవెన్స్ కూడా ప్రతి నెల 32000 చెల్లిస్తున్నారు. గతంలో పాత కమిషనర్ శ్రీహరి రాజు ఉన్నప్పుడు జనరల్ ఫండ్ నుంచి కమిషనర్ వేతనం ఇవ్వదు అంటూ కొందరు కౌన్సిలర్లు సమావేశం చర్చించారు.కానీ అమలు చేయడం లేదు. ప్రజల పన్నుల రూపంలో వచ్చిన జనరల్ ఫండ్ నిధులను ప్రజల అవసరాలకు ఖర్చు చేయడం లేదని ఆరోపణ నలు ఉన్నాయి.

జనరల్ ఫండ్ నిధులతో అభివృద్ధి పనులు చేయలేదు

మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో పట్టణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు.. సిబ్బంది జీతాలు , పారిశుధ్యం , శానిటేషన్ ఇతర నిర్వాహణ ఖర్చులకు నిధులు సరిపోతున్నాయి.
షబ్బీర్ ,మున్సిపల్ ఏఈ అచ్చంపేట.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ- పెబ్బేర్

పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ 55 గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. గోపాల్ కు మూడు రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైదరాబాదులో సర్జరీ చేయించుకుని గ్రామానికి వచ్చారు. శనివారం రాత్రి గుండెపోటు వచ్చి అకాల మరణం పొందారు. గోపాల్ రెండు పర్యాయాలు సర్పంచ్గా పనిచేశారు. గ్రామంలో అందరితో పేరు ప్రఖ్యాతలు పొందారు. గోపాల్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం తెలిపారు. మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి గోపాల్ భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు గోపాల్ భౌతిక దేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. గోపాల్ కు భార్య నాగేశ్వరమ్మ ఇద్దరు కుమారులు అమెరికా ఆస్ట్రేలియాలో ఉన్నందున అంత్యక్రియలు సోమవారం జరగనున్నాయి. మంత్రి నిరంజన్ రెడ్డి అంత్యక్రియలకు హాజరు కానున్నారని టిఆర్ఎస్ నాయకులు

ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి.

నవతెలంగాణ- పెద్దమందడి.


దేశంలోని యువత స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా మెలగాలని పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్ అన్నారు. ఆదివారం పెద్దమందడి మండల కేంద్రంలో జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్, 2కే రన్ ను నిర్వహించారు. వాలీబాల్ లో మొదటి బహుమతి స్వామి వివేకానంద యువజన సంఘం మద్దిగట్ల టీం గెలుచుకోగా రెండవ బహుమతి ముందరి తండా గెలుపొందింది. గణేష్ మొదటి బహుమతి గెలుచుకున్నారని పెద్ద మందడి ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేస్తూ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో మెలుగుతూ గెలుపు ఓటములను సమానంగా తీసుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు అన్నారు. గ్రామాలలో యువత బాధ్యతతో మెలుగుతూ గ్రామస్తులకు అవగాహన కలిగించాలని వారు అన్నారు. యువత ఎలాంటి నేరాలకు పాల్పడకుండా చక్కటి భవిష్యత్తును ఏర్పరచుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని చేరుకునే దిశగా ప్రయాణించాలని వారు యువతకు సూచించారు. పెద్దమందడి పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా పసుల శేఖర్ రెడ్డి..

వెల్దండ : కల్వకుర్తి తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా పసుల శేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వెల్దండ మండల పరిధిలోని లక్ష్మారెడ్డి గార్డెన్ లో ఆదివారం తాలుక రెడ్డి సేవా సమితి నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం తాలుక స్థాయి రెడ్డి సేవా సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,జెడ్పిటిసి విజతా రెడ్డి,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం,వంగూరు జడ్పిటిసి కేవీయన్ రెడ్డి,వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ పేద రెడ్డి కులస్తుల కోసం ప్రతి ఒక్కరం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా పసులవ శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మందా అరవింద్ రెడ్డి,కోశాధికారిగా గోలి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులుగా యెన్నం రాజేందర్ రెడ్డి,ద్యాపా వెంకట్ రెడ్డి,బోజిరెడ్డి మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శులుగా పల్లా విజయలక్ష్మి,చల్లా సురేందర్ రెడ్డి,చల్లా కొండల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రెడ్డి సేవ సమితి మహిళా కమిటీ ఎన్నిక

గౌరవ అధ్యక్షురాలిగా తోడేటి భారతి రెడ్డి,అధ్యక్షురాలిగా మిరియాల పావని, ఉపాధ్యక్షురాలుగా సునీత,ప్రధాన కార్యదర్శిగా పావని,సహాయ కార్యదర్శిగా కుడుముల పద్మ, కార్యవర్గ సభ్యులుగా శైలజ లలితమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి నాయకులు రాఘవేందర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి తాలుక స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్‌ఫేర్ విద్యార్థులకు స్ఫూర్తి

నవ తెలంగాణ - కందనూలు

నిర్మల్‌లో నిర్వహించనున్న సైన్స్‌ఫేర్ విద్యార్థులకు, యువతకు విద్యాపరంగా మంచి స్ఫూర్తి నిస్తుందనిజిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. నిర్మల్‌లో సోమవారం నుంచి11వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణం నుంచి రాష్ట్రస్థాయిలో ప్రదర్శనలు ఇచ్చే విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో కలిసి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేలాదోహదడపడుతాయన్నారు.రాష్ట్రస్థాయిలో సత్తాచాటి జాతీయ స్థాయిప్రదర్శనలకుఎంపికయ్యేలా జిల్లా విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. తరలివెళ్లిన వారిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కార్మిక, కర్షక పత్రిక 'నవ తెలంగాణ'

నవతెలంగాణ, కోడేరు

కార్మిక, కర్షక పత్రిక నవ తెలంగాణ అని కోడేరు మండల ఎస్సై నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్సై నరేందర్‌రెడ్డి నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, జడ్పీ హెచ్ఎస్ చైర్మన్ శేఖర్ , మచ్చరాములు,యూత్ అధ్యక్షుడు మిద్దెరాజు, యాపచెట్టు లాలు, రాజు, కన్నయ్య, ఈశ్వర్, బాలస్వామి, బీఎస్ జేఏసీ నాయకు డు ఆది సోమనాథ్, విలేకరి పరుషరాముడు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



'రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించాలి'



నవ తెలంగాణ - కందనూలు

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించాలని జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో గొర్రెల కాపరుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.ప్రభుత్వం గొర్రెల కాపరులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. ఖాళీగా ఉన్న పశువైద్యుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో ని శిఖం గౌటా న్ భూములను గొర్రెలు , మేకలు పశువులు మేతలకు సొసైటీల ద్వారా అప్పగించాలని అభిప్రాయపడ్డారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరునికి రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.3000ల చొప్పున పింఛన్ ఇవ్వాలని పేర్కొన్నారు. సన్నాక సమావేశంలో నాయకులు" రవి , చంద్రమౌళి, శ్యాంసుందర్, చంద్రశేఖర్ రాములు, మల్లేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్



నవతెలంగాణ -అచ్చంపేట

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ అని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీనుయాదవ్ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వర్ధ కమలాకర్ జెండాఊపి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం జిల్లా జట్టుకు ఎంపికలు నిర్వహించారు.ఈ ఎంపికలో జిల్లా నలుమూలల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ వెటరన్ క్రీడా కారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీల్లో తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా 35 సంవత్సరాల నుంచి 90 సంవత్సరాల పైబడిన క్రీడాకారులకు 100 మీటర్లు, 200 మీటర్లు ,400 మీటర్లు, 800 మీటర్లు,1500 మీటర్లు, 5,000 మీటర్లు,10,000 మీటర్ల పరుగు పందెం, వాకింగ్, లాంగ్‌జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, షార్ట్ పుట్,హ్యామర్ త్రో, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో తదితర అంశాలలో ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు సుభాషిణి, రాజన్ గౌడ్,లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు,అసోసియేషన్ సభ్యులులక్ష్మీ, మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, వసంత్, సూర్య నారాయణ, పాండు, పుల్యానరేందర్, మని, చంద్రకళ,శిరీష, రమేష్, రాఘవేందర్, సీనియర్ క్రీడాకారులు ఎల్లయ్య, ఉమా శంకర్, వెటరన్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే.. ఉద్యోగాల నోటిఫికేషన్లు



నవతెలంగాణ - అచ్చంపేట

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఓట్ల కోసమే ప్రభుత్వం పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయడం జరుగుతుందనితెలుగుదేశం పార్టీ అచ్చంపేట ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్అండబీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.టీఆర్ఎస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా దళిత బంధు అమలు చేస్తామనిచెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రాష్ట్రంలో డబుల్ బెడ్రూంలు ఎక్కడకూడా పంపిణీ చేయలేదన్నారు. పూర్తయిన డబుల్ బెడూరం ఇళ్లను నియోజకవర్గాలలో నిరుపేదలకుపంపిణీ చేయాలనిడిమాండ్‌చేశారు. వెంటనే లెదర్ పాకను వినియోగంలోకి తీసుకురావాలని ప్రధాన డిమాండ్ తో చర్మకారులతోటి లెదర్ పార్క్ ముందు నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో టీడీపీనాయకులు వెంకటరమణ, తిరుపతయ్య , నిరంజన్, సత్యనారాయణ, తిరుపతయ్య, పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలోని మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డిని ఊరుకొండపేట యూత్ కాంగ్రెస్ నాయకులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు ఆదివారం కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆపద్బాంధవుడిగా నిలిచిన గొప్పనాయకుడు మాదారం సర్పంచ్ అని కాంగ్రెస్ యువ నాయకులు షాకీర్, మాసుమ్, జాకీర్, ఇంతియాజ్, సాజిత్, షాహిద్‌లు అన్నారు. కార్యక్రమములో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డీ ఎస్ ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

చలో ప్రగతి భవన్ ముట్టడి

నవ తెలంగాణ - కొల్లాపూర్ రూరల్

ఎస్సై కానిస్టేబుల్ సమస్య లని పరిష్కరించాలని చలో ప్రగతి భవన్ ముట్టడి బీ శివ వర్మ డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలను సరిచేసి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రశ్నాపత్రంలో తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు అభ్యర్థులందరికీ ఏడు మార్కులు కలపాలని, ఈవెంట్స్ సెలక్షన్‌లో ఎత్తును కొలిచేందుకు తీసుకువచ్చిన డిజిటల్ విధానాన్ని రద్దు చేసి పాత మాన్యువల్ పద్ధతుల్లోనే కొనసాగించాలని, లాంగ్ జంప్ 3.8 మీటర్స్ నుండి 4 మీటర్స్ కి పెంచడాన్ని వెనక్కి తీసుకొని 3.8 మీటర్స్ నే కొనసాగించాలని, 1600/800 మీటర్స్ రన్ ను చేదించిన అభ్యర్థులను మెయిన్స్ ఎగ్జామ్ కు అనుమతించాలని తెలిపారు. ఆధ్వర్యంలో కొల్లాపూర్ లో ఆ సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ పోలీస్ అభ్యర్థుల సెలక్షన్ విషయంలో పరీక్షలు నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి ఎస్ ఎల్ పి ఆర్ బి ఘోర వైఫల్యం చెందిందని తప్పును సర్దిపుచ్చుకోవడానికి మొండి ధోరణితో ముందుకు వెళుతుందని తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను సైతం పెడచెవిన పెట్టి ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఈ రిక్రూట్మెంట్ విషయంలో జరిగిన అవకతవకలను సరిచేసి వెంటనే అభ్యర్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సై ,కానిస్టేబుల్ , అభ్యర్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహమ్మద్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామకృష్ణ చందు తదితరులు పాల్గొన్నారు.

మాడకు రెగ్యులర్ డీటీడీఓను నియమించాలి

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మా నాయక్



నవతెలంగాణ - బల్మూరు

మాడకు రెగ్యులర్ డీటీడీఓను నియమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మా నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం మూడవ మండల మహాసభ కాట్రావత్ శివ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎల్ . దేశ్య నాయక్, ఎం.శంకర్ నాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ... మన నూర్‌లోని మాడ కార్యాలయం ద్వారా గిరిజనులకు అనేక రు ణాలు అందవని ఎనిమిదేళ్లు కావస్తున్న రుణాలు ఇవ్వ కపోవడం కనీసం బాధలు చెప్పుకోవడానికి వెళ్లాలన్న డీటీడీఓలు రెగ్యులర్‌గా ఉండకపోవడం తాత్కాలికంగా, ఇన్‌చార్జి డీటీడీఓలు ఉండడంతో గిరిజనులు సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనేక గ్రామాలలో గిరి వికాస్ కింద బోర్లు వేసుకొని సంవత్సరాలు గడుస్తున్న మోటర్లు , పైపులు పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.తక్షణమే మోటర్లు, పైపులు పంపిణీ చేయాలన్నారు. మంజూరైన గిరి వికాస్ బోర్లు గిరిజనుల పొలాల్లో బోర్లు వేయాలన్నారు. మననూర్ లోని మాడ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. 50 శాతంకు పైగా ఉన్న గిరిజన తండాలను, చెంచు గూడాలను, ఎరుకుల పెంటలను ఏజెన్సీలో కలపాలని డిమాండ్ చేశారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డును నియమించి బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని అభిప్రాయపడ్డారు. అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజనులను అడవిలోని ఉత్పత్తి ఫలాలను సేకరించడానికి వెళ్లనీయకుండా ఫారెస్ట్‌అధికారులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అందులో భాగంగానే గత సంవత్సరం గిరిజనులు ఇప్ప పూలు సేకరించడానికి గిరిజనులపై అధికారులు దాడి చేశారని గుర్తు చేశారు. గిరిజనుల సమస్యలపై భవిష్యత్‌లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కేతావత్ గోపాల్ ఉపాధ్యక్షులుగా మధ్య నాయక్, రాత్లావత్ రూప్సింగ్, కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా వడ్య శ్రీనివాస్ సహాయ కార్యదర్శులుగా కే.సురేష్ లచ్చ్య, కమిటీ సభ్యులుగా రవి, చంప్లి, లక్ష్మణ్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాట్రావత్ శివ , మూడవ రాజు కేతావత్, మధ్య కేతావత్ శ్రీరామ్ సురేష్ , రాయుడు , రాజు , కేతావత్ గోపాల్, వడ్య శ్రీనివాస్ పాల్గొన్నారు

మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ స్కైలాబ్ బాబు



నవ తెలంగాణ - కందనూలు

దేశం, రాష్ట్రంలో మతోన్మాదుల ఆగడాలు, ఉద్రిక్తత పరిస్థితులను అరికట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో కులం, వర్గం క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యా ంగం లోని భావప్రకటన స్వేచ్ఛను భౌతిక దాడులతో ముడి పెడుతున్నారన్నారు.పౌరహక్కులు హరించే విధంగా వ్యవహరిస్తుందన్నారని విమ ర్శించారు. రాష్ట్రంలో టీఆర్ ఎస్ అధికారంలో ఉన్న ప్పటికీ దళితులపై ఆర్ఎస్ఎస్,వీహెచ్‌పీ కార్యకర్తలు దాడులకు పాల్ప డ్డారన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉ న్నత పాఠశాలలో దళిత ఉపాధ్యాయుడు మ ల్లిఖార్జున్‌పై సైన్స్ చెప్పడం నేరంగా భావించిన ఆర్ ఎస్ ఎస్ బీజేపీ దుండగులు బలవంతంగా వేధించి దూషించి అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు నేటికీ కొనసాగుతున్నాయని, ఈ దాడుల వెనకాల మతోన్మాద శక్తుల హస్తం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కేవీపీఎస్‌కార్యకర్తలు సామాజిక న్యాయం రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం పోరాడాలన్నారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశరాములు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. మతం మతోన్మాదం అనే అంశంపై సీఐటీయూ రాష్ట్రనాయకులు వీరాంజనేయులు క్లాసు బోధించారు కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు ,నందిపేట భాస్కర్, పులిజాల అశోక్ , జగన్ ,హన్మంత్ శివ జిల్లా కమిటీ సభ్యులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మహాసభలకు తరలిన జర్నలిస్టులు

నవ తెలంగాణ- కందనూలు

హైదరాబాద్ పటాన్ చెరువులోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ద్వితీయ మహాసభ, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు పదవ ప్లీనరీకి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి యూనియన్ నాయకులు, సభ్యులు భారీగా తరలివెళ్లారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం టీయుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మహాసభలకు వెళ్లే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందు ఉందన్నారు. మీడియా అకాడమీ ద్వారా చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. యూనియన్ ద్వితీయ మహాసభలకు భారీగా తరలివచ్చిన జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై సంక్షేమంపై ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు. తరలివెళ్లిన వారిలో జెమినీ సురేష్, దినకర్ రావు, చంద్రశేఖర రావు, అహ్మదుల్లా ఖాన్, రాజేష్ గౌడ్, కానాపురం ప్రదీప్, నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గలతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి జర్నలిస్టులు, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టులు ఉన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివి 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమతోపాటు పాఠశాలలో చదువుకొని మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివలింగం , సీతారామారావు రాములు, విద్యార్థులు యాదమ్మ సుమతి పుష్పానిల పద్మ విజయమ్మ రాఘవేందర్ నిశాంత్ శేఖర్ బాలరాజు ప్రవీణ్ కుమార్ ఫయాజ్ సూర్యప్రకాష్ అశోక్ రెడ్డి అరిఫ్ శేఖర్ రెడ్డి సురేష్ నయం కలీంపాషా హరిలాల్ పురుషోత్తంరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - ఊరుకొండ

జడ్చర్ల పట్టణంలో జనవరి 7, 8 తేదీలలో జరిగిన సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్‌లో ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన విక్టరీ షోటోఖా కరాటే అసోసియేషన్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారని కరాటే మాస్టర్లు కిరణ్, వినోద్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో సబ్ జూనియర్ ఫైట్ విభాగంలో ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన గువ్వమనెమ్మ గుమ్మడయ్య(ప్రశాంత్) దం పతుల చిన్న కుమారుడు గువ్వ జాషువా ప్రసాద్ పా ల్గొని బంగారు పతకం సాధించగా.. సబ్ జూనియర్ కటాస్ విభాగంలో లహరి పాల్గొని రజత పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను నాగర్ కర్నూల్ జిల్లా కరాటే , కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, గ్రాండ్ మాస్టర్ మల్లికార్జున్ గౌడ్, సీనియర్ మాస్టర్ కిరణ్ నాయక్, మాస్టర్ వినోద్ నాయక్ లు అభినందించి ముున్ముందు మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఎంసెట్ , నీట్ ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా నోడల్ అధికారి జీ. వెంకటరమణ



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు ఎంసెట్ , నీట్. ప్రత్యేక శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి జీ. వెంకటరమణ సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంత వి ద్యార్థులు, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ఎంసెట్ ,నీట్ ప్రత్యేక శిక్షణా తరగతులు ప్రారంభించామని, రోజువారి విద్యార్థుల ఉపస్థితి సంఖ్యను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నామని తెలిపారు.ఇంటర్ విద్య పాఠ్యాంశాలతో పాటు అదనంగా ఈ ప్రత్యేకశిక్షణ తరగతులు ఆయా సంబ దిత కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అధ్యా పకులు బోధిస్తున్నారని, రెగ్యులర్ తరగతులతో పాటు వి ద్యార్థులు ఈ అవకాశాన్ని విని యోగిం చుకొని, ఫిబ్రవరి మొదటివారంలో శిక్షణ పొందిన వి ద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, జిల్లాలోని అ న్ని ప్రభుత్వ కళాశాలల నుంచి 50 మంది బాలికలను , 50 మంది బాలురను ఎంపిక చేసి రెసిడెన్షియల్ కో చింగ్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామని తె లిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు ఎంసెట్ , నీట్‌పోటీ పరీక్షలలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మహిళా సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం



నవ తెలంగాణ - కందనూలు

మహిళ సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత అన్నారు. ఆదివారం కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రంలో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలలో ఆమె పాల్గొని మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై చిన్నచూపు చూస్తున్నాయని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు . మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోవడం బిజెపి ప్రభుత్వ మనువాద విధానాలు బట్టబయలు అయ్యాయని విమర్శించారు. జాతీయ మహాసభలలో మహిళల హక్కుల కోసం పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తెలంగాణ రాష్ట్రంలో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

'తాగడానికి నోచుకోని మిషన్ భగీరథ నీళ్లు'



నవతెలంగాణ - ఉప్పునుంతల

మిషన్ భగీరథ నీటి సరఫరాలో పైప్‌లైన్ లీకేజీల కారణంగా నీరు కలుషితమై తాగేందుకు పనికి రాకుండా పోతున్నాయని డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోపించారు. ఆదివారం ఉప్పు నుంతల మండలంలోని ఉప్పర్పల్లి గ్రామంలో ఆయన పర్యటించి మాట్లాడారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్ల అందక ప్రజలు ఇబ్బందుకు పడుతున్నారన్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రజలకు మంచి నీటిని అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రేనయ్య , మండల యూత్ అధ్యక్షుడు మహేష్, మండల యూత్ ఇన్‌చార్జి అంతటి శేఖర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య గౌడ్, అమ్రాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హరినారాయణ గౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కేసు నమోదు చేయాలని వినతి

నవ తెలంగాణ - కంద నూలు

నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం శాయిన్ పల్లి మార్కండేయ జలాశయ ప్రాంతాన్ని పరిశీలనకు వెళ్లిన సాగునీటి ప్రాజక్టుల నిపుణులు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డా.నాగం జనార్ధన్‌రెడ్డిని బీ అర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకోవడంతో ఘర్షణకు దారితీసింది. శాయిన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడి చేసి, అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది, దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు చేసి చర్యలూ తీసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం అందజేసిన డా.నాగం జనార్ధన్ ఒడ్డి మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి మాజీ ఎంపీ టిపిసిసి ఉపాధ్యక్షులుడా.వంశీకృష్ణ ,%జుఞ వీశ్రీఖ%, డీసీసీ అధ్యక్షులుస్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

చెట్టును తొలగింపు

నవ తెలంగాణ- కృష్ణ

కృష్ణ మండలం పరిధిలోని జాతీయ రహదారి హిందూపూర్ గ్రామం నుండి టై రోడ్ మార్గమధ్యన ఉన్న ప్రమాదవశాత్తులో ఎండి ఉన్న ఒక పెద్ద చెట్టును ఆదివారం గోవింద భక్తులు సహాయంతో కృష్ణా పోలీస్ కానిస్టేబుల్ మల్లికార్జున్ కొమ్మలను తొలగించారు. చాలా రోజుల నుంచి రోడ్డుపై వాహనదారులకు భయాందోళన కలిగించిన ప్రమాదవశాత్తులో ఉన్న చెట్టు కొమ్మలను తొలగించడంతో వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

అంధుల అక్షర ప్రదాత బ్రెయిలీ

నవతెలంగాణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని అందులో పాఠశాలల గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ. 214 వ లూయీ బ్రెయిలీ అంధుల అక్షర ప్రదాత జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగాని కొనసాగించిన గద్వాల ఎమ్మెల్యే.మీకు అందత్వం ఉన్న మీ అక్షర ఆయుధంతో ప్రపంచ దేశాలను తిరిగి వచ్చే ఘనత మీకే దక్కుతుందన్నారు.మీకు కళ్ల లేకపోయినా మీరు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లడం చూసి నేను గర్వపడుతున్నన్న ఎమ్మెల్యే..నేడు ఈ కార్యక్రమము మీ మధ్యలో గడపడం నాకు ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చెశారు.అందులో ఆటపాటలతో కళా ప్రాంగణం పులకించుకోగా నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.



విలేకరుల మీద దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాజోలి మండలంలో ముగ్గురు విలేకరుల మీద టిఆర్ఎస్ పార్టీ గుండాలు దాడులు చేసిన చాలా బాధాకరమన్నారు. పట్టపగలు అక్రమ ఇసుక దందాలకు ఈ అధికార పార్టీ గుండాలు నాయకులు తెర లేపుతూ ఆ వార్త సేకరణ కోసం వచ్చిన విలేకరుల మీద దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసిన వారి మీద తక్షణమే పోలీసులు చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి విలేకరులకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకే స్తుతించి పోతున్నాయని విలేకరుల మీద దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అమానుషమని ప్రశ్నించే వారి మీద దాడులు చేయడం సబబు కాదని పాల్పడిన వారి మీద పోలీస్ శాఖ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



నవ తెలంగాణ - నారాయణపేట

ఈనెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా సాగర్ రోడ్ మన్నెగూడ లో బి ఎం ఆర్ సార్థ కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బాలాజీ ఆదివారం పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుచున్నట్లు తెలిపారు. కేరళ మాజీ మంత్రి కే శైలజ టీచర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని, ప్రముఖ విద్యా వేత్త చుక్క రామయ్య, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరగుచున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో విద్యారంగ స్థితిగతులను, అధ్యయనం ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి డాక్యుమెంటేషన్ ప్రిపేర్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పొదన్నతులు నియామకాలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కుటుంబానికి శాపం గా మారిన సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా నిరంతరం కార్యచరణ చేసి పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అనంతరం మండల వనరుల కేంద్రం దగ్గర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కే. భీమయ్య ఉట్కూర్, దామరగిద్ద మండలాల ప్రధాన కార్యదర్శిలు ఎస్ .రవికుమార్, వెంకట్ నాయక్ ,బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ 5వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలో జనవరి 13, 14 తేదీలలో యూటీఎఫ్ ర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించబడును. టీఎస్ యుటిఎఫ్ జోగులంబ గద్వాల్ జిల్లా కె.తిప్పన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని, మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలలో మెరుగైన సౌకర్యాలు ఏర్పడతాయని ఆశించిన సాకారం కాలేదని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మహాసభల్లో తీర్మానించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, ఈ మహాసభ ను జోగులంబ గద్వాల్ జిల్లా నుంచి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఫ్ ప్రధాన కార్యదర్శి గోపాల్ , జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా కోశాధికారి చక్రధర్ జిల్లా కార్యదర్శులు మద్దిలేటి ,హన్మంత్ రెడ్డి,చంద్రకాంత్,రమణ,బీసన్నతిలక్ ఉస్సేని, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు సర్వే చేసి పరిష్కరించాలి

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల మండల పరిధిలో మేళ్లచెరువు గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారి సమస్యను పరిష్కరించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణ అన్నారు.. ఆదివారం గ్రామాన్ని అరుణమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆర్ యూ బి ద్వారా పడుతున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం వచ్చిందంటే ఆర్ యు బి లోకి పెద్ద ఎత్తున నీళ్ల చేరుతున్నాయని దాని కారణంగా బయట కు రాకుండ తమకు సంబంధాలు తెగిపోతున్నాయని వివరించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తమ పరిస్థితి అంతేనని గోడును వెళ్లబోసు కున్నారు. మరో బ్రిడ్జి గుండా పూర్వం నుండి దారి ఉందని దానిని ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల అండదండలతో మూసివేసారని డికె.అరుణమ్మ దృష్టికి తీసుకువచ్చారుదీంతో స్పందించిన డికె. అరుణమ్మ టిఆర్ఎస్ పార్టీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామ ప్రజలు దారి కోసం గత కాలం నుండి అడుగుతున్న పరిష్కరించకుండా మరింత కఠినం చేయడంపై ఆమె ఆక్షేపించారు. రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి గతంలో ఉన్న రహదారిని ప్రజలకు చూపించాలని కోరారు జిల్లా కలెక్టర్ కూడా దీనిపై స్పందించాలని ఆమె సూచించారు.రైల్వే అధికారులు ఆర్ యు బి లో వర్షాకాలంలో నిలుస్తున్న నీటిని ఎప్పటికప్పుడు పంపించే విధంగా చూడాలన్నారు. ఇందుకోసం సీనియర్ ఇంజనీర్ అధికారులు పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం ఆర్ యు బి లో వర్షం చేరితే మోటార్ల సహాయంతో తోడు వేయాల్సి ఉందని దీనివలన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైల్వే అధికారులు పరిశీలించాలని కోరారు.ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ టి రామాంజనేయులు ,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,కౌన్సిలర్ త్యాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహులు,పుడూర్ నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, రాముడు, వెంకటన్న, రామకృష్ణ, సుధాకర్ నాయుడు,రాజేష్ ఉన్నారు..

అంధుల జీవితం నేటి సమాజానికి ఆదర్శం

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్లో డాక్టర్ లూయీ బ్రెయిలీ గారి 214 వ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానికఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మరియు జడ్పీ చైర్మన్ సరిత హాజరయ్యారు. డాక్టర్ లూయీ బ్రెయిలీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు .ఎమ్మెల్యే కి ఆర్గనైజేషన్ ప్రోగ్రాం సభ్యుడు ప్రధాన కార్యదర్శి అశోక్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన సంవత్సర సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.నేటి సమాజంలో చిన్నచిన్న సమస్యలను తలకిమించిన భారంగా భావిస్తూ వాటిని ఎదుర్కోలేక తనువు చాలిస్తున్న ఎంతోమంది యువతకు అంధుల జీవితాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు.రెండు కళ్ళు కనిపించకపోయినా ఆరు చుక్కల లిపితో అక్షరాలను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్,జడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు నరహరి గౌడ్ గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, గద్వాల మండలం పార్టీ అధ్యక్షుడు రాముడు, టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, ప్రిన్సిపల్ రంగన్న, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చలో...అబ్...ఖేలో..!

- ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా నిధులు
- నాగర్ కర్నూల్ జిల్లాలో 792 పాఠశాలలకు రూ.52,60 లక్షలు విడుదల
- నేరుగా యాజమాన్య కమిటీల ఖాతాల్లో జమ
- రానున్న ఆట వస్తువులు ?



నవ తెలంగాణ - కందనూలు

మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు కొత్తరూపు తీసుకు వస్తున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టారు. చదువులతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో ఆటల ఆడించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులను నియమిస్తోంది. విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం 'క్రీడానిధి' పేరుతో ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తోంది. ఈ క్రీడా నిధులను నేరుగా పాఠశాలల యాజమాన్య కమిటీ ఖాతాల్లో జమ చేస్తున్నది. ఈ నిధులతో పాఠశాల యాజమాన్య కమిటీలు క్రీడా సామగ్రిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. క్రీడా సామగ్రి కొనుగోలు కోసం ప్రాథమిక పాఠశాలలకు రూ.5 వేలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.10వేల చొప్పున నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వం క్రీడానిధులు విడుదల చేయటంతో సర్కారు బడుల్లో క్రీడా సామగ్రి విద్యార్థులకు అందుబాటులోకి రానున్నది. నాగర్ కర్నూలు జిల్లాకు రూ.52.60 లక్షలు విడుదల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు క్రీడల్లో రాణించేలా చర్యలు తీసుకుంటున్నది. క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆటలు ఆడేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసమరైన క్రీడా సామగ్రి కొనుగోలుకు నాగర్ కర్నూలు జిల్లా రూ.52.60 లక్షల నిధులు విడుదల చేసింది.532 ప్రాథమిక పాఠశాలలకు రూ.5వేల చొప్పున రూ.26.60 లక్షలు, 127 ప్రాథమికోన్నత పాఠశాలలకు 10వేల చొప్పున రూ 12. 70 లక్షలు,133 ఉన్నత పాఠశాలలకు 10వేల చొప్పున రూ.13.30 లక్షలు. జిల్లాలోని 792 ప్రాథమిక, ప్రాథమికొన్నత మరియు ఉన్నత పాఠశాలలకు నిధులు విడుదల చేసింది.ఈ నిధులను నేరుగా పాఠశాలల యాజమాన్య కమిటీ ఖాతాల్లో జమయ్యాయి. ఈ నిధులతో పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ కిట్, బాస్కెట్‌బాల్, షాట్‌పుట్, స్కిప్పింగ్ రోప్స్, త్రోబాల్, టెన్నిస్ కిట్ తదితర క్రీడా సామగ్రిని కొనుగోలు చేయనున్నారు. జిల్లాలోని 792 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా సామగ్రి అందుబాటులోకి రానున్నది. దీంతో విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకునే అవకాశం దక్కనున్నది. నిధులు విడుదల చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాలల యాజమాన్య కమిటీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

క్రీడా సామగ్రి కొరత ఉండదు.



క్రీడా నిధులు రావడంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా సామగ్రి కొరత ఇక ఉండదు. ప్రభుత్వ నిబంధనల మేరకు క్రీడా సామగ్రిని కొనుగోలు చేసేలా జిల్లా విద్యాశాఖ అధికారి మార్గదర్శకాలు జారీ చేశారు. **డి.కే. ప్రసాద్ గౌడ్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి**

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ 'క్రీడానిధి'ని ఏర్పాటు చేసింది. క్రీడానిధి డబ్బులను నేరుగా పాఠశాలల యాజమాన్య కమిటీ ఖాతాల్లో జమ చేసింది. ఈ నిధులతో క్రీడా సామగ్రి కొనుగోలు చేస్తారు. ప్రాథమిక పాఠశాలలకు రూ.5 వేలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.10వేల చొప్పున నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడానిధులు విడుదల చేయడంతో సర్కారు బడుల్లో క్రీడా సామగ్రి విద్యార్థులకు అందుబాటులోకి వచ్చి ఆటల్లో విద్యార్థులు మెరువనున్నారు.ఆరోగ్యకరమైన సమాజం కావాలంటే పాఠశాల స్థాయి నుండి క్రీడలకు ప్రాధాన్యత ఉండాలనే ఉద్దేశంత రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామీణ క్రీడాలకు శుభపరిణామం



మారుమూల గ్రామాల్లోని విద్యార్థులు క్రీడలపై ఆసక్తి ఉన్నా.. క్రీడా సామాగ్రి లేక చాలా మంది విద్యార్థులు క్రీడల్లో రాణించడం లేదు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయడం చాలా సంతోషం.రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు అధిక నిధులు కేటాయించడం ఆనందంగా ఉంది

డి. సుభాషిని వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీపురం ఉన్నత పాఠశాల

పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

నవ తెలంగాణ - ఊట్కూర్



వెంటనే పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని పిఆర్‌టియుటి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్దన్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రమైన ఉట్కూర్ లో పి ఆర్ టి యు సంఘ క్యాలెండర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ప్రతి ఉపాధ్యాయునికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వెంటనే పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా పిఆర్ ఖుల సమస్యలపై నిరంతరం పనిచేసే సంఘం పి ఆర్ టి యు అని, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించి ఎన్నో జీవోలు తెచ్చిన ఘనత పి ఆర్ టి యు సంఘానికి ఉందన్నారు. కావున లిజిల్లాలోని ఉపాధ్యాయు లందరూ పి ఆర్ టి యు అధికారిక అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డి గారిని బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నారాయణ పేట మండల అధ్యక్షులు రఘువీర్, జిల్ల అసోసియేట్ అద్యక్షులు పి. అనిల్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు గోపాలకృష్ణ, సత్యపాల్ ,గోవర్ధన్, నారాయణ, విజయ్ కుమార్, భాస్కర్, ఆనంద్ కుమార్,ఎస్.ఆనంద్ కుమార్, ఫజల్,రవి గురునాథ్, గోవర్ధన్, శ్రీవిద్య, అనిత,భ్రమరాంబ, ఇందిరా దేవి, మాధురి, అశోక్ బాబు, మనోహర్, నరేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల మల్టీకలర్ క్యాలెండర్ ఆవిష్కరణ

వీపనగండ్ల : మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల మల్టీ కలర్ 2023 క్యాలెండర్ను ఆదివారం రోజు ఎస్సై రామన్ గౌడ్ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం, కృష్ణయ్య యాదవ్ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సేవ చేసిన దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన మహనీయుల ఫోటోలతో క్యాలెండరును ముద్రించడం, వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడం శుభ పరిణామం వారు కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకులు జెట్టి వెంకటస్వామి కెవిపిఎస్ మండల అధ్యక్షులు శరత్ నాయకులు వెంకటేష్ రాము సిపిఎం నాయకులు ఆశన్న సీఐటీయూ నాయకులు రామన్ గౌడ్, రైతు సంగం నాయకులు ఈశ్వర్ గోపి, ఆంజనేయులు, ఎత్తం, వెంకటేష్ ముత్యాలు, పరిటాల రవి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ బయలుదేరిన నాయకులు



నారాయణపేట టౌన్ : హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద జరిగే కార్మిక కర్షక ఐక్యత సదస్సు కు ఆదివారం పేట జిల్లా కేంద్రం నుండి కార్మిక నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్న కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిందని పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కోడు లుగా మార్చిందని ఆరోపించారు. హైదరాబాద్ కు బయలుదేరిన నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బలరామ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర నాయకులు బొక్క కాశీనాథ్, జోషి, అంజిలయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

మరికల్ : మండల కేంద్రం నుంచి హైదరాబాదులో ఇందిర పార్కు దగ్గర జరుగుతున్న కార్మక కర్షక ఐక్యత సదస్సుకు మరికల్ మండలం నుండి బి మల్లేష్, నారాయణపేట జిల్లా వసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడు, సిఐటియు జిల్లా కన్వీనర్ బాల్ రాం, కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర నాయకులు కాశీనాథ్ సిఐటియు నాయకులు జోషి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు యూసుఫ్, చంద్రప్ప వివో ఏ జిల్లా అధ్యక్షులు భీమేష్ నాయకులు మొగులప్ప మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు సాయిలు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్య, మారెప్ప తదితరులు బయలుదేరి వెళ్లారు

అస్తవ్యస్తంగా గ్రామ పంచాయతీ వ్యవస్థ

- అప్పుల బాధలతో కన్నీరు మున్నీరవుతున్న గ్రామ సర్పంచ్.
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైన్యం.
- పల్లె నిద్రలో పలు సమస్యలు వెల్లువ.
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : మండల పరిధిలోని వామన్ పల్లి గ్రామం పంచాయతీలో గ్రామ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.శనివారం రాత్రి రెండో విడత పల్లెనిద్రలో భాగంగా మండల పరిధిలోని జీరబండ సమావేశం నిర్వహించి వామన్ పల్లి గ్రామంలో రాత్రి ఆయన అక్కడే బస చేశారు. మరుసటి రోజు ఉదయం ఆయన ప్రతి కాలనీలో పర్యటిస్తూ గ్రామ ప్రజలను గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యలను ఆయనకు వివరిస్తూ... నూతనంగా ఏర్పడిన వామన్ పల్లి గ్రామపంచాయతీలో ఇప్పటివరకు అద్దె భవనంలోనే పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తూ, అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు పంచాయతీని ఏకగ్రీవంగా నిర్ణయించినప్పటికీ 25 లక్షల రూపాయలు నిధులు పంచాయతీ ఇస్తున్నామని హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఆ గ్రామంలో ఎలాంటి కార్యరూపం దాల్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి అడ్డుపడుతున్నారని గ్రామస్తులు ఆయనకు క్లుప్తంగా వివరించారు. క్రీడా మైదానంలో పిచ్చి మొక్కలు మలిచినా ఆ మైదానం కేవలం ముళ్లపొదళ్లకే పరిమితమైందని పిల్లలకు ఆ స్థలాన్ని క్రీడా మైదానం ఏర్పాటు చేయకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అలాగే డంపింగ్ యార్డులో చెత్త తరలించని పరిస్థితి ఏర్పడిందని, గతంలో ఇచ్చిన హామీలలో గ్రామ వార్డులలో సిసి రోడ్లు వేస్తామని ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టకుండా కేవలం తమని ఓటు బ్యాంకుగా వినియోగించుకొని ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా మోసం చేస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు.గ్రామపంచాయతీ అయినప్పటినుండి ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి దేవాలయాలు కానీ గ్రామ బొడ్రాయి కానీ లేదని అన్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ ని వివరాలను అడిగి తెలుసుకోగా.... ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గారికి వివరిస్తూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలు వాస్తవమేనని దీనికి పంచాయతీ కార్యదర్శి పూర్తిగా గ్రామ అభివృద్ధికి తోడ్పడకుండా నాకు సహకరించడం లేదని అడుగడుగునా అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు... ఈ విషయంపై అధికారులకు తెలియజేసినప్పటికీ తమ ఫలితం శూన్యంగా మారిందని రంజిత్ కుమార్ గారికి వివరిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ..గ్రామంలో అనేక రకాలుగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతూ గతంలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ఈ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలు ఎన్నుకున్న గ్రామ సర్పంచుకు సహకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే ఈ విషయంపై స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వామన్ పల్లి రంగస్వామి, ధరూరు మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప,ఆంజనేయులు, మండల కార్యదర్శి రాము, సుదర్శన్,నాయకులు, మద్దిలేటి, నర్సింహులు,అశోక్,జనార్ధన్,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు ప్రేమ్ రాజ్, లక్ష్మన్న,ఆశన్న,భూపతి నాయుడు, తిమ్మప్ప, కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి,రఘు తదితరులు పాల్గొన్నారు.

రైతులు రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోండి

కృష్ణ : గ్రామంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నామని కృష్ణ మండల తహసీల్దార్ బి సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ సమస్యలను స్థానికంగా తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మండల స్థాయిలో చేగుంట గ్రామములో గ్రామసభ ద్వారా రెవెన్యూ సదస్సును మంగళవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తునమనీ రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ధరణిలో మిగిలి ఉన్న కొద్దిపాటు భూ సమస్యలను ధరణిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడానికి రెవెన్యూ యంత్రాగం గ్రామంలో గ్రామ సభ ద్వారా పరిష్కరించే విధంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఓపెన్ టెన్త్ , ఇంటర్ ,సద్వినియోగం చేసుకోండి

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకట సాయి స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఓపెన్ ఇంటర్ రాష్ట్ర కోఆర్డినేట్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, విద్యార్థుల విద్య అభ్యాసన, తరగతి గదులు, రికార్డులను పరిశీలన, విద్యార్థుల సంఖ్య, పరిశీలించారు. ఈ సందర్భంగా కోఆర్డినేట్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్యలో ఆపివేసిన విద్యను, విద్యార్థులు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . గృహిణిలు, ఉద్యోగస్తులు, రాష్ట్రవ్యాప్తంగా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ,ప్రవేశం పొందవచ్చు అని తమ ఉన్నత విద్యకు ,మార్గ అనుగుణంగా చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంబడి వెంకట సాయి సెంటర్ కోఆర్డినేట్ కే చెన్నారెడ్డి, జ్యోతి, రామలింగం, కిషోర్, భాగ్యశ్రీ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ- ధరూర్

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నాన్ టీచింగ్%డ%వర్కర్స్ అసోసియేషన్ కేజీబీవీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర ప్రథమ మహాసభ గోడ పోస్టర్స్ గద్వాల మండలం,గోనుపాడు కేజీబీవీ హాస్టల్ దగ్గర విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంజిపేట రాజు పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సక్సెస్‌ఫుల్ గా నడుస్తున్నాయన్నారు. నాన్ టీచింగ్ సిబ్బంది కృషి ఫలితంగానేనని,వారి శ్రమను గుర్తించకుండా తెలంగాణ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు,కస్తూర్బా గాంధీ పాఠశాలలో సంవత్సరాల తరబడి నాన్ టీచింగ్ సిబ్బంది పని చేస్తున్నారని,చాలీచాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కేజీబీవీ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్,11 వేల మంది కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చాడని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది కూడా రెగ్యులరైజ్ జాబితాలో చేర్చి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ వ్యవస్థ తెలంగాణ రాష్ట్రంలో ఉండబోదని అన్ని శాఖల్లో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేస్తామని 2014లో కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని,వెంటనే 11,103 మందిని క్రమబద్ధీకరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కేజీబీవీ పాఠశాలలో 475 పైగా ఉన్నాయని దీన్నిలో పనిచేసే కార్మికులకు కనీస.ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడికి పాల్పడుతుందని తెలిపారు,ఆధునిక సమాజంలో కూడా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఇలాంటి దుర్మార్గమైన విధానాన్ని రద్దు చేసి కేజీబీవీల్లో పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు,. ఈ కార్యక్రమంలో. ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి యం. నర్సింహులు,వర్కర్స్ ఈరమ్మా, అరుణ, కమ్మలమ్మ, గీత,రాధా, మెరిష,లక్షమ్మా,సరోజమ్మ,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూలే ,అంబేద్కర్ జీవిత చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

నవతెలంగాణ -ధరూర్

భారతదేశ సంఘ సంస్కర్తలు, నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మహనీయులు, దేశ చరిత్రలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి మాతా సావిత్రిబాయి పూలే, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రలను పాఠ్యాంశాలలో చేర్చాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో కలిసి అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టెల మల్లేశం మాట్లాడుతూ భారత సామాజిక నిర్మాణంలో భాగంగా నూటికి 85 శాతం ఉన్న నిమ్న వర్గాల ప్రజలు అసమానతలు, అణచివేతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యకు, సంపదకు, అధికారానికి అత్యధిక ప్రజలు దూరంగా నెట్టివేయబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జిల్లా వాసులు అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తారి అశోక్ కుమార్, వంగాల కొండల్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొవొల్ల విజయకుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం, రంగారెడ్డి జిల్లా మహిళా నాయకురాలు పెద్దేటి జ్యోతి, నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.